ఉంటాయో వారే శ్రేష్ఠాత్మ. అందరు తీవ్రపురుషార్థులే కానీ పురుషార్థిగా ఉన్నప్పటికీ కూడా విశేషతలు ప్రభావితం చేస్తాయి. అందరు సంపన్నంగా అవుతున్నారు కదా! సంపన్నం అయిపోయారు అనే సర్టిఫికెట్ ఎవ్వరికి లభించలేదు కానీ సంపన్నతకు సమీపంగా చేరుకుంటున్నారు. దీనిలో నెంబర్‌వారీగా ఉన్నారు. కొంతమంది చాలా సమీపంగా చేరుకున్నారు, కొంతమంది నెంబర్‌వారీగా ముందు,వెనుక ఉన్నారు. ఆస్ట్రేలియా వారు అదృష్టవంతులు. త్యాగం యొక్క బీజమైన భాగ్యాన్ని పొందుతున్నారు. శక్తిసేన కూడా బాప్‌దాదాకి చాలా ఇష్టం ఎందుకంటే ధైర్యం ఉన్నవారు. ఎక్కడ ధైర్యం ఉంటుందోఅక్కడ బాప్‌దాదా సహాయం సదా వెంట ఉంటుంది. సదా సంతుష్టంగా ఉండేవారు కదా! సంతుష్టత సఫలతకు ఆధారం. మీరందరు సంతుష్ట ఆత్మలు కనుక సఫలత మీ యొక్క జన్మసిద్ధ అధికారం. అర్థమైందా! ఎవరైతే సమీపంగా మరియు ప్రియంగా ఉంటారో వారిని తమ వారిగా భావించి అందరు సదా వారి వెనుకే ఉంటారు కానీ ఆస్ట్రేలియా వారిపై ఎగ్స్ట్రా చర్చ జరుగుతుంది. మంచిది.

## హోలీ యొక్క రహస్యం ...... 25-3-86

ఉన్నతోన్నతమైన బాప్‌దాదా తన యొక్క పవిత్రమైన, సంతోషమైన హంసలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా స్వరాజ్యాధికారి అలౌకిక రాజ్యసభ చూస్తున్నారు. ప్రతీ ఒక్క శ్రేష్ఠ ఆత్మపై లైట్‌కిరీటం మెరుస్తూ చూస్తున్నారు. ఈ రాజ్యసభయే పవిత్ర సభ. ప్రతి ఒక్క ఉన్నతమైన పావన పూజ్య ఆత్మలు కేవలం ఈ ఒక్క జన్మ కొరకే పావనం అంటే పవిత్రంగా కాలేదు కానీ పావనం అంటే పవిత్రంగా అయ్యే రేఖ అనేక జన్మల యొక్క పెద్ద రేఖ. కల్పమంతటిలో ఇతరాత్మలు కూడా పావనంగా, పవిత్రంగా అవుతాయి. పావన ఆత్మలు ధర్మపిత రూపంలో ధర్మస్థాపన చేయడానికి నిమిత్తమౌతారు. వెనువెంట గొప్ప ఆత్మలు కూడా పావనంగా అవుతారు కానీ వారు పావనంగా అవ్వడంలో మరియు మీ పావన ఆత్మలలో తేడా ఉంటుంది. మీరు పావనంగా అయ్యే సాధనం చాలా సహజం, ఏ శ్రమ లేదు. ఎందుకంటే బాబా ద్వారా మీకు సుఖం, శాంతి పవిత్రత యొక్క వారసత్వం సహజంగా లభిస్తుంది. ఈ స్మృతి ద్వారా సహజంగా మరియు స్వతహాగానే అవినాశి అవుతారు. ప్రపంచం వారు పావనంగా అవుతారు కానీ శ్రమతో అవుతారు మరియు వారు 21 జన్మలు వారసత్వ రూపంలో పవిత్రత పొందలేరు. ఈరోజు ప్రాపంచిక లెక్క ప్రకారం హోలీ.వారు హోలీ జరుపుకుంటున్నారు, మీరు స్వయమే పరమాత్మ రంగులో ఉండే పవిత్ర ఆత్మలుగా అవుతున్నారు. జరుపుకోవటం అంటే కొద్ది సమయమే కానీ తయారవ్వటం అంటే జీవితం అంతా ఉంటుంది. వారు హోలీ రోజు జరుపుకుంటారు మీరు పవిత్ర జీవితాన్ని తయారు చేసుకుంటున్నారు. ఈ సంగమయుగం పవిత్ర జీవితం యొక్క యుగం. రంగుతో రంగరించబడటం అంటే అవినాశి రంగు అంటుకోవటం. ఇది తొలగించుకోవలసిన పని లేదు. సదాకాలికంగా బాబా సమానంగా అయిపోయారు. సంగమయుగంలో నిరాకార బాబా సమానంగా కర్మాతీత నిరాకార స్థితిని అనుభవం చేసుకుంటున్నారు మరియు 21 జన్మలు బ్రహ్మాబాబా

Created by Universal Document Converter

సమానంగా సర్వగుణ సంపన్నంగా, సంపూర్ణ నిర్వికారి, శ్రేష్ఠ జీవితాన్ని అనుభవం చేసుకుంటున్నారు. కనుక మీ హోలీ సాంగత్యం యొక్క రంగులో బాబా సమానంగా అవ్వటం. సమానంగా అయ్యేంత పక్కా రంగు అంటించుకున్నారా. ఇలాంటి హోలీ ప్రపంచంలో ఎవరైనా ఆడుకుంటారా? బాబా సమానంగా అయ్యే హోలీ ఆడుకునేటందుకు వస్తున్నారు. రకరకాల రంగులు బాబా ద్వారా ప్రతీ ఆత్మపై అవినాశిగా వేయబడుతున్నాయి. జ్ఞానం యొక్క రంగు, స్మృతి యొక్క రంగు, అనేక శక్తుల యొక్క రంగు, గుణాల యొక్క రంగు, శ్రేష్ఠ దృష్టి, శ్రేష్ఠ వృత్తి, శ్రేష్ఠ భావన, శ్రేష్ఠ కామన యొక్క రంగు స్వతహాగా సహజంగా వేసుకుంటున్నారు. ఆ ఆత్మిక రంగు ఎంత సహజంగా వేసుకుంటున్నారు. పవిత్రంగా అయ్యారు అంటే హోలీగా అయిపోయినట్లే. వారు హోలీ జరుపుకుంటారు. ఏవిధమైన గుణమో ఆవిధమైన రూపం తయారవుతుంది. ఆ సమయంలో వారికి ఎవరైనా ఫోటో తీస్తే ఎలా అనిపిస్తుంది? వారు హోలీ జరుపుకుని ఏవిధంగా అవుతున్నారు మరియు మీరు హోలీ జరుపుకుని ఫరిస్తా నుండి దేవతగా అవుతున్నారు. ఇవన్నీ మీ స్మృతిచిహ్నాలే కానీ వారికి ఆధ్యాత్మిక శక్తి లేనికారణంగా ఆధ్యాత్మిక రూపంలో జరుపుకోవటం లేదు. బాహర్ముఖీగా ఉన్న కారణంగా బాహ్య రూపంగానే జరుపుకుంటున్నారు. మీరు యదార్ధ రూపం ద్వారా మంగళ కలయిక జరుపుకోవాలి.

హోలీ యొక్క విశేషత - కాల్చటం, జరుపుకోవటం మరియు మంగళ కలయిక జరుపుకోవటం. ఈ మూడు విశేషతలతో స్మృతిచిహ్నం తయారయ్యింది. ఎందుకంటే మీరందరు పవిత్రంగా అవ్వడానికి ముందుగా పాత సంస్కారాలు, పాత స్మృతులు అన్నీ యోగాగ్నిలో అంటించారు. అప్పుడే బాబా సాంగత్యం యొక్క రంగుతో హోలీ జరుపుకున్నారు అంటే బాబా సమానంగా అయ్యే సాంగత్యం యొక్క రంగు అంటించుకుంటున్నారు. ఎప్పుడైతే ప్రతి ఆత్మకు బాబా సాంగత్యం యొక్క రంగు అంటుకుంటుందో అప్పుడు విశ్వంలోని సర్వాత్మలు పరమాత్మ పరివారంగా అయిపోతారు. పరమాత్మ పరివారం అయిన కారణంగా ప్రతీ ఆత్మ పట్ల శుభ భావన స్వతహా సంస్కారంగా అయిపోతుంది. అందువలన సదా ఒకరికొకరు మంగళ కలయిక జరుపుకుంటారు. శత్రువులు అయినా, ఆసురీ సంస్కారాల వారు అయినా కానీ ఈ మంగళ కలయిక ద్వారా వారికి కూడా పరమాత్మ యొక్క రంగు యొక్క తుంపర తప్పకుండా వేస్తున్నారు. ఎవరైనా మీ దగ్గరకి వస్తే ఏమి చేస్తారు? మీరు బాబా యొక్క పిల్లలు. ఈ ప్రేమ యొక్క కలయిక, శుభ భావన యొక్క కలయిక ఆ ఆత్మలకి కూడా పాత విషయాలను మరిపింపచేస్తుంది. వారు కూడా ఉత్సాహంలోకి వస్తారు. అందువలన ఉత్సవ రూపంలో స్మృతిచిహ్నం తయారయ్యింది. బాబాతో హోలీ జరుపుకోవటం అంటే అవినాశి ఆత్మిక రంగులో బాబా సమానంగా అవ్వటం. వారు ఉదాసీనంగా ఉంటారు. అందువలన సంతోషం కోసం ఈ రోజు పెట్టారు మరియు మీరు సదా సంతోషంలో నాట్యం చేస్తూ, పాడుతూ ఆనందంలో ఉంటున్నారు. ఏమయ్యింది? ఎందుకు అయ్యింది? ఎలా అయ్యింది? అని ఎక్కువగా అయోమయంలో ఉండే వారు ఆనందంగా ఉండలేరు. మీరు త్రికాలదర్శి అయిపోయారు కనుక ఎందుకు, ఏమిటి, ఎలా అనే సంకల్పాలు రాకూడదు. ఎందుకంటే మూడు కాలాలు తెలుసుకుంటున్నారు. ఎందుకు జరిగింది? ముందుకి వెళ్ళడానికి పరిక్ష వచ్చింది అని మీకు తెలుసు. ఎందుకు జరిగింది? క్రొత్తదేమీ కాదు. ఎలా అయ్యింది? మాయ మరింత గట్టిగా చేయడానికి వచ్చింది మరియు వెళ్ళిపోయింది. త్రికాలదర్శి స్థితిలో

Created by Universal Document Converter

ఉండేవారు వీటిలో అయోమయం అవ్వరు. ప్రశ్నతో పాటు వెనువెంటనే జవాబు మొదటే వచ్చేస్తుంది. ఎందుకంటే త్రికాలదర్శీలు. పేరు త్రికాలదర్శి కానీ వర్తమానం లో ఎందుకు అయ్యింది? ఏవిధంగా అయ్యింది? దీనిని తెలుసుకోలేకపోతున్నారు అంటే వారిని త్రికాలదర్శి అని ఎలా అంటారు! అనేకసార్లు విజయీ అయ్యారు మరియు అవుతారు కూడా. భూతకాలం మరియు భవిష్యత్తు కూడా తెలుసుకుంటున్నారు మేమే బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవతగా అయ్యేవారము అని. ఈరోజు మరియు రేపటి విషయం తెలుసుకోవటం ద్వారా ప్రశ్న సమాప్తి అయ్యి బిందువు వస్తుంది.

హోలీ అంటే అర్థం - జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇలా బిందువు పెట్టడం వస్తుంది కదా? హోలీ అంటే కాలుస్తారు కూడా. రంగుని రంగరించుకోవటం కూడా హోలీ మరియు బిందువు పెట్టడం కూడా హోలీ. మంగళ కలయిక జరుపుకోవటం కూడా హోలీ. నాలుగు రకాలుగా హోలీ జరుపుకోవటం వస్తుంది కదా! ఒక రకం తక్కువైనా ప్రకాశ కిరీటం నిలబడదు. పడిపోతూ ఉంటుంది. కిరీటం బిగువుగా లేకపోతే పడిపోతూ ఉంటుంది కదా! నాలుగు రకాలుగా హోలీ జరుపుకోవటంలో పాస్ అయ్యారా? బాబా సమానంగా అవ్వటం అంటే బాబా సంపన్నుడు మరియు సంపూర్ణుడు కూడా. ఈ శాతం యొక్క స్థితి ఎప్పటి వరకు ఉంటుంది? స్నేహం ఉంటే స్నేహి సమానంగా అవ్వటంలో కష్టం ఉండదు. సదా బాబాపై స్నేహం ఉంటే బాబా సమానంగా ఎందుకు కాలేరు? సహజమే కదా!

ఈవిధంగా సదా పవిత్రంగా మరియు సంతోషంగా ఉండే పవిత్ర హంసలకు, ఉన్నతోన్నత మైన బాబా సమానంగా అయ్యే పవిత్రంగా అయ్యే అవినాశి శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా బాబా సమానంగా అయ్యి సదా పవిత్ర యుగంలో సంతోషంగా ఉండే శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా పవిత్ర హంసలై జ్ఞాన రత్నాలతో సంపన్నంగా ఉండే శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా సర్వ రంగులలో లీనమై ఉంటూ పూజ్యాత్మగా అయ్యే శుభాకాంక్షలు ఇస్తున్నారు. శుభాకాంక్షలు కూడా మరియు సదా ప్రియస్మృతులు మరియు సదా యజమాని పిల్లలకు సేవాధారి బాబా యొక్క నమస్తే. ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సదా స్నేహి అవ్వండి ...... 27-3-86

సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు స్నేహసాగరుడైన బాబా తన యొక్క స్నేహి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మిక స్నేహం ప్రతి బిడ్డను సహజయోగిగా చేస్తుంది. ఈ స్నేహం పాత ప్రపంచాన్ని అంతటినీ సహజంగా మరిపింప చేసే సాధనం. ఈ స్నేహం ప్రతీ ఆత్మని బాబా వారిగా చేయటంలో ఒక శక్తిశాలి సాధనం. స్నేహం బ్రాహ్మణ జీవితం యొక్క పునాది.స్నేహం శక్తిశాలి జీవితాన్ని తయారుచేసుకోవడానికి, పాలనకి ఆధారం. స్నేహం. బాబా దగ్గరకి చేరుకున్న శ్రేష్ఠ ఆత్మలందరు స్నేహం ఆధారంగానే చేరుకున్నారు. స్నేహమనే రెక్కలతో ఎగురుకుంటూ మధువననివాసి అవుతున్నారు. బాప్‌దాదా స్నేహి పిల్లలందరినీ చూస్తున్నారు; అందరూ స్నేహి పిల్లలే కానీ తేడా


Created by Universal Document Converter